
**ఆశయాల కోసం పెళ్ళి వాయిదా వేసుకున్న అమ్మాయిని గౌరవించాలా? గేలి చెయ్యాలా?**




# ఆశయాల అంచున

ఒక చల్లటి సాయంకాలం. కిటికీలోంచి నీలాకాశం కేసి చూస్తున్నాను. చల్లగాలి రివ్వున వచ్చి నా ముఖాన్ని తాకింది. అందమైన ఆకాశంలో తెల్లటి గాలిపటం ఎగురుతోంది. దానిని ఎగురవేసే అబ్బాయి తనే ఎగురుతున్నట్లు మహా ఆనందపడిపోతున్నాడు. ఆ పసివాడి ముఖంలోని ఆనందాన్ని గమనిస్తున్న నేను అమ్మ పిలుపు విని ఈ లోకంలోకి వచ్చాను "ఏమ్మా?" వంటగదిలోకి వెళ్ళాను. అమ్మ బియ్యం ఏరుతోంది. "నాన్నగారొచ్చారా?" అమ్మ అడగటం విని నవ్వుకున్నాను. నాన్నగారొస్తే తెలియదూ? అయినా అమ్మ ఆదుర్దా నాకు తెలియనిది కాదు నేను జవాబివ్వకుండా మళ్ళీ వచ్చి కిటికీ దగ్గర నుంచున్నాను. ఈసారి నన్ను ఆలోచనలు చుట్టుముట్టాయి. నాన్నగారు వెళ్ళి చాలాసేపే అయింది అమ్మ తన ఆదుర్దాని బయట పెడుతోంది. ఐతే, నేను నా ఆదుర్దాని బయటకి కనిపించకుండా జాగ్రత్త పడుతున్నాను. నా మనస్సు నెల్లాళ్ళ క్రిందట జరిగిన సంఘటనని తలుచుకుంటోంది

మేము మొత్తం నలుగురు పిల్లలము. ముగ్గురన్నయ్యల తరువాత నేను. అన్నయ్యలందరికీ పెళ్ళిళ్ళయిపోయాయి. ఉద్యోగరీత్యా తలో ఊళ్ళో ఉన్నారు అందరూ. నేను యం.యస్.సి చేసి ఇక్కడే వుమెన్స్ కాలేజీలో బోటనీ లెక్చరర్‌గా ఉంటున్నాను. అపుడే నేను లెక్చరర్‌గా చేరి 2 ఏళ్ళు అయిపోయాయి. ఎప్పటినుంచో 'పెళ్ళిచేసుకో'మని గొడవ చేస్తున్న అన్నయ్యలకి ఇంక ఇపుడు పెళ్ళి



చేసుకుంటాననీ. వాళ్ళు సంబంధాలు చూడటానికి ఒప్పుకున్నాను. అయితే అదృష్టమో, దురదృష్టమో కానీ, ఒక సంబంధం నన్ను వెతుక్కుంటూ, దానంతట అదే వచ్చింది

నా కొలీగ్ శ్యామల నాకు చాలా అప్త మిత్రురాలు. ఆమె కుటుంబంతో నాకేకాదు. మా ఇంటిల్లిపాదికీ స్నేహముంది. శ్యామల పెళ్ళి జరిగింది ఈమధ్యనే. ఆ పె ఏలూరులో జరిగింది దానికి మా అందరి తరఫునా నేనే ఎటెండ్ అయి అపుడే...సరిగ్గా, ఆ పెళ్ళిలో పిన్నత్తగారు నన్ను చూడట నిజానికి పెళ్ళి అవంగానే శ్యామల నన్ను తన ఆప్తమిత్రురాలిగా. పరిచయం చేసింది. అపుడే శ్యామల పిన్నత్తగారు

గురించి ఎక్కువగా... మరీ ఎక్కువగా ప్రశ్నలు వేసింది. మా ఇంటిపేరు దగ్గర్నుంచీ మా చిన్నన్నయ్య అత్తవారింటి పేరు వరకూ. నాకు నవ్వు వచ్చింది. చిత్రంగా అనిపించింది కూడా. కానీ తరువాత పెళ్ళి హడావిడిలో మరిచేపోయాను.

ఒకరోజు హఠాత్తుగా శ్యామల నాన్నగారు మా ఇంటికి ఒక పెద్ద మనిషిని వెంట పెట్టుకొచ్చారు. నేను కాలేజీ నుంచీ వచ్చేసరికి మా నాన్నగారూ, ముందు హాల్లో కూర్చుని వారితో మాట్లాడుకుంటున్నారు. ఇంతలో నాన్నగారు నన్ను చూసి, "రామ్మా" అని, ఆయనవైపు తిరిగి, "ఇదుగో ఈ పిల్లే మా అమ్మాయి. పేరు సమీర ఎమ్.ఎస్.సి చేసి మొన్ననే ఉమెన్స్ కాలేజీలో పోస్టు లెక్చరర్‌గా ఉంటోంది" అని పరిచయం చేశారు. అలా పరిచయం చేస్తున్నప్పుడు నాన్నగారు చాలా గర్వంగా ఫీల్ అవుతూ ఉంటారని తనే చెప్పారు. నేను వారికి నమస్కారం చేసి లోపలికి వచ్చేశాను. స్నానం చేసి, కాఫీ తాగుతూ, తీరిగ్గా నేను పేపరు చూస్తున్న సమయంలో, నాన్నగారు వారిని పంపేసి లోపలికొచ్చారు. ఆయన ముఖంలో ఆనందం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. ఆయన నా దగ్గరగా వచ్చి తల నిమురుతూ అమ్మతో "పార్వతీ, మన పిల్ల అదృష్టవంతురాలే" అన్నారు. ఆ అర్థం కానట్లే అమ్మకి కూడా తెలియలేదు. "ఏం. అదెప్పుడూ అదృష్టవంతురాలే. కొత్తగా ఇప్పుడంటున్నారేమిటి. మాట" అమ్మ నావైపు ఆప్యాయంగా చూస్తూ అంది. నాన్నగారన్నారు "ఇప్పుడొచ్చిన ఆయన ఎవరో తెలుసా? ఆది శేషయ్యగారని, రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్‌ట. మన శ్యామలకి చినమామగారు" నాన్నగారు చెబుతుండగానే, నాకు వెంటనే ఏలూరు పెళ్ళిలో నన్ను అనేక ప్రశ్నలేసి వేధించిన ఆవిడ గుర్తొచ్చింది. ఆ విషయమే నాన్నగార్కి చెప్పాను. "ఓహో, ఈయన భార్యనుకుంటానండీ, శ్యామలా పెళ్ళిలో నన్ను సవాలక్ష ప్రశ్నలేసింది" నాన్న నన్ను చూస్తూ, నవ్వుతూ అన్నారు. "ఆవిడలా ఎందుకు ప్రశ్నలేసిందో తెలుసా అమ్మా?" నేను 'తెలియదన్నట్టు' తలాడించాను. ఈసారి నాన్నగారు అమ్మకి జవాబు చెప్పారు. "ఆయనకి ఒక్కడే కొడుకు, ఇద్దరు కూతుళ్ళు ఆడపిల్లలకి పెళ్ళిళ్ళు అయిపోయాయట కొడుక్కి చేయాలట. అతని పేరు అశోక్ వర్ధన్. ఎమ్.కామ్. చదివి ఆంధ్రా బ్యాంకులో ఆఫీసర్‌గా చేస్తున్నాడుట. అతనికి ఎన్ని సంబంధాలు చూసినా నచ్చటం లేదుట. మొన్న శ్యామల పెళ్ళిలో అమ్మాయిని చూశాడుట. అతనికే కాక వాళ్ళందరికీ నచ్చిందట. ఈ విషయాన్ని చెప్పడానికి స్వయంగా ఆదిశేషయ్యగారు వచ్చారు. అమ్మాయి ఎలాగా అతన్ని చూడలేదు కాబట్టి ఒకసారి ఆయనే వాళ్ళబ్బాయిని ఇక్కడికి పంపిస్తారుట. నేను అలాగే అన్నాను" నాన్నగారు నావైపు తిరుగుతూ "ఏమ్మా?" అన్నారు. ఇంక నాకు అక్కడ ఉండటం సిగ్గనిపించింది. నెమ్మదిగా అక్కడి నుంచీ తప్పుకున్నాను.

ఆ తరువాత పెళ్ళిచూపులు కూడా

చాలా తమాషాగా జరిగినాయి ఆరోజు ఆదివారం అవటం వల్ల, సాయంత్రం కావటంచేత, నేను తీరిగ్గా, ముందు మొక్కలకి పాదు చేస్తున్నాను, గులాబీ మొక్కకి పదునుచేసి సంతృప్తిగా చూసుకుంటున్న సమయంలో, మోటార్ సైకిల్ ఆగిన చప్పుడయింది. చప్పున తలతిప్పి చూశాను. ఎవరో కొత్తవ్యక్తి. ఇతన్ని ఇంతకు ముందు ఎప్పుడూ చూడలేదు ఎవరైనా అన్నయ్యల ఫ్రెండ్ అయ్యుంటాడు. ఇప్పటికీ అన్నయ్యల కోసం ఎవరో ఒకరు వస్తూనే ఉంటారు నేను ఆలోచిస్తూండగానే అతను నా సమీపానికి వచ్చేశాడు, తెలుపు మీద ముదురు నీలం గీతలున్న ఖరీదైన చొక్కా, ముదురు నీలం పాంటు, ఛాయనఛాయ, ఒత్తయిన జుట్టు సూదైన ముక్కు, మీసాలతో చాలా ఆకర్షణీయంగా కనిపించాడు నేను అతన్ని పరీక్షించినట్లే, అతను కూడా ఒక్కక్షణం గాలికి ఎగిరే నా జుట్టుని, [illegible] లేత గులాబీరంగు చీరనీ, మట్టిగా ఉన్న నా చేతులనీ పరీక్షగా చూశాడు. నేను తేరుకుంటూ, "ఎవరు కావాలండీ?" అన్నాను సమయానికి అమ్మా, నాన్న గార్లు ఇంట్లో లేరు నాన్నగారి ఫ్రెండ్ కంటికి ఆపరేషన్ అయితే చూడటానికి వెళ్ళారు. అతను నా ప్రశ్నకి సమాధానంగా, "మీరు సుమిత్ర కదూ?" అన్నాడు. ఐతే ఇతను నా కోసమే వచ్చాడన్నమాట నేను లెక్చరర్‌ని అవటం వల్ల ఎంతో మంది శిష్యరాళ్ళ అన్నయ్యలు, తమ్ముళ్ళు, తండ్రులు వస్తూండటం పరిపాటే కాబట్టి ఇతను కూడా అందుకే వచ్చాడనుకుని చిన్నగా నవ్వుతూ, అతనిని లోపలికి ఇన్‌వైట్ చేసి హాల్లో కూర్చోబెట్టి చేతులు కడుక్కొని కొద్దిగా చెదిరిన జుట్టుని సరి చేసుకుని వచ్చాను తీరిగ్గా. కుర్చీలో కూర్చుని "ఆ! ఇప్పుడు చెప్పండి, మీరు

## చదువు ముఖ్యం!



గోవా, డయ్యూ, డమన్ కేంద్రపాలిత ప్రాంతాలలో ప్రస్తుత అక్షరాస్యతరేటు యాభైఏడు శాతం ఉంది! ఇంతటి ఘనవిజయాన్ని సాధించడానికి అక్కడ ఎంతో కృషి జరిగింది. ఐదునుండి పదకొండు సంవత్సరాల వయసులో ఉన్న పిల్లలందరూ అక్కడ స్కూళ్ళలో చేరుతున్నారట! పిల్లలకు ప్రాథమిక సౌకర్యాలు ఉచితంగా ఇవ్వడమే కాక ... మధ్యాహ్న భోజన పథకాన్ని కూడా ఎంతో సమర్థవంతంగా అక్కడ అమలు జరుపుతారు! ఇలా మన దేశమంతటా అక్షరాస్యతరేటు పెరిగినప్పుడు...మనకిప్పుడున్న సమస్యలు సగం తగ్గిపోతాయి—

—జూపిటర్

ఎవరి తాలూకు?" అన్నాను. అతను తికమక పడ్డట్లు కనిపించాడు.


"నేనా... నాపేరు అశోకవర్ధన్, ఏలూరులో ఆంధ్రాబ్యాంకులో ఆఫీసర్‌గా ఉంటున్నాను. ఇక్కడికి నాకు ట్రాన్స్‌ఫర్ అయ్యేలా ఉంది. ఆ పనిమీద నిన్న ఇక్కడికి వచ్చాను. మీ నాన్నగారు నన్ను ఈరోజు టీ'కి పిలిచారు. మీ నాన్నగారు లేరనుకుంటాను" అన్నాడు చిన్నగా నవ్వుతూ.

నేను హడలిపోయాను. 'ఇతను... అతను అశోకా? అయితే ఇపుడేం చేయాలి. నాకు ఎందుకో కాళ్ళు వణకడం మొదలెట్టాయి నాకంటూ, ఇంతవరకూ ఎలాంటి పెళ్ళిచూపులు జరగకపోవడం వల్లనేమో అనుభవం అందులో... మొదటిసారిగా... అమ్మా, నాన్న లేరు. నాకు ఏం చేయాలో తోచలేదు. అతని ఎదుటి నుంచీ పారిపోవాలనిపించింది. అందుకే ఎలాగో లేచి నుంచుని, "కొంచెం టీ తెస్తాను" అన్నాను. నా కంఠం నాకే కొత్తగా వినిపించింది. కనీసం ఆ నెపంతోనైనా లోపలికి వెళ్ళిపోదామనుకున్న నాతో అతను "ప్లీజ్, నేను ఇపుడే తీసుకుని వచ్చాను. మీరు వచ్చి కూర్చోండి. అసలు చూస్తుంటే మీనాన్నగారే మనం మాట్లాడుకోవడానికి ఏకాంతం కల్పించారల్లే ఉంది" అన్నాడు నవ్వుతూ. నేను తెల్లబోయాను. ఆలోచిస్తే ఉదయం అమ్మ నాకు తలంటిపోయటం, "నువ్వు లెక్చరర్‌వి నీకోసం ఎంతోమంది వస్తుంటారు. మాసిన చీరలు కట్టుకుంటే బావుండదు. ఇంట్లో కూడా మంచి చీరలు కట్టుకో" మని చెప్పడం, ఏం తోచటం లేదంటూ పరమ హడావిడిగా పులిహోర, మైసూర్ పాకు చేసి, 'ఆకలేస్తే. సాయంత్రం తినమ'ని చెప్పడం...ఇవన్నీ గుర్తొచ్చాయి. ఒళ్ళు మండిపోయి ఏడుపొచ్చినంత పనైంది నాకు. ఎలాగో ఉన్న నన్ను మరోసారి అతనే అర్థించాడు 'కూచో'మని. తిరిగి వచ్చి కూర్చున్నాను. కూర్చున్నానే కానీ, ఆ వాతావరణం ఎంతో ఇబ్బందికరంగా ఉంది నాకు. ముందు అతనే మాట్లాడాడు మా డిపార్టుమెంటు గురించీ, అందులో పనిచేసే లెక్చరర్స్ గురించీ, క్లాస్‌పిల్లల గురించీ బోలెడు విషయాలు అడిగి తెలుసుకున్నాడు. ఆ తరువాత తమ దగ్గరకు వచ్చే కష్టమర్స్ గురించీ, ముఖ్యంగా పల్లెటూళ్ళ నుంచీ బంగారం దాచుకోవడానికి వచ్చిన ఆడవాళ్ళు ఆ నగలన్నీ ఒంటినిండా దిగేసుకొచ్చి వాటిని లాకర్లలో దాచడానికీ, తీసేటప్పుడు భర్తని ఎన్నెన్ని శాపనార్థాలు పెడ్తూ ఏడుస్తూ తీస్తారో చెప్పి నన్ను నవ్వించి నాకు అతనిదగ్గర మొహమాటం పోయేలా చేశాడు. ఈ కబుర్లతో ఓ అర గంట గడిచిపోయింది. నేను నవ్వుతూ, "ఉండండి ఒక్క నిముషం" అని లోపలికెళ్ళి రెండు ప్లేట్లలో అమ్మ చేసినవి సర్ది తీసుకొచ్చాను. అతను ముందు మొహమాటపడ్డాడు తీసుకోవడానికి. నేను బలవంతం చేయడంతో తీసుకున్నాడు. ఆ తరువాత కాఫీకూడా చేసి తీసుకొచ్చాను. అమ్మ మళ్ళీ ఫ్రెష్‌గా డికాషన్‌వేసి ఉంచింది. అమ్మ రాంగానే గట్టిగా పోట్లాడాలని నిర్ణయించుకున్నాను.

కాఫీ ప్రకరణం కూడా పూర్తయిన తరువాత అతను "ఆ! ఇప్పుడు ఇంక

మనంమన విషయాలు గురించి మాట్లాడుకుందాము" అన్నాడు నేనేం మాట్లాడకపోవడంతో అతనే "మీరునాకు నచ్చారు. నేనుకూడా మీకు నచ్చినట్లయితే మిగిలిన విషయాలు పెద్దవాళ్ళు చూసుకుంటారు వాళ్ళకి కావలసింది మన అభిప్రాయాలే కదా?" అన్నాడు. నేనేంచెప్పను అసలు. అసలు ఎలా చెప్పాలి? నేనే కళ్ళు వాల్చుకుని ముందుకు పడిన నా జడని కొసలని వేలితో రాస్తూ కూచున్నాను. "ఆ! ఆ! మీజడ కూడా, మీకుమల్లే అందంగా, పొడుగ్గా ఉంటుందన్న విషయం నాకు తెలుసులెండి. మీ అభిప్రాయాన్ని తెలియచెయ్యండి ప్లీజ్" అతని పొగడ్త! నాకు సిగ్గేసింది

నా అంగీకారాన్ని ఎలా తెలియచెప్పాలో కూడా తెలియని పరిస్థితి అది. ఆ సమయంలో నా స్నేహితురాలు కాంచన ఉంటే "క్లాసుపిల్లలకి ఎన్నో తెలియని విషయాలు చెబుతావు అతనికి తెలియని నీ మనసులోని ఇష్టాన్ని తెలియ చెప్పడానికి సిగ్గెందుకే" అనేదేమో కూడా! అది ఉంటే ఎంతబాగుండేది. నా అంగీకారాన్ని తెలిపేసేది నా మౌనానికి అంతరాయం కలిగిస్తూ, మళ్ళీ అతనే "నేని సస్పెన్స్‌ను భరించలేను ఇంతదూరం వచ్చి. మీ అభిప్రాయాన్ని తెలుసుకోకుండా వెళ్ళడం నాకిష్టంలేదు పోనీ నెగెటివ్ ఆర్ పాజిటివా? చెప్పండి" అతను నావైపే చాలా ఆసక్తిగా చూస్తున్నాడు నేనింక నా సంకోచాన్ని విడిచిపెట్టాను. ఇది నా జీవితానికి సంబంధించిన విషయం సిగ్గుపడితే ఎట్లా? గట్టిగా నన్ను నేనే మందలించుకున్నాను. మెల్లిగా గొంతు సవరించుకుని,



"మై...మై ఆన్సర్ ఈజ్..." ఒక్క క్షణం ఆగాను. అతను ముందుకు వంగి నా వైపే చాలా క్యూరియస్‌గా చూస్తుంటే, చాలా నెమ్మదిగా, నాకే వినిపించనంత నిదానంగా "పాజిటివ్" అన్నాను. నా కంఠం వణకడం నాకే ఆశ్చర్యాన్ని కలిగించింది ఇంతగా నేను ఇంటర్వ్యూకెళ్ళినపుడు కూడా భయపడలేదు నా ఇష్టాన్ని తెలిపికూడా నేనింక అక్కడ కూర్చోలేక పోయాను. లేచి లోపలికొచ్చేస్తుంటే, "థాంక్యూ, థాంక్యూ వెరీమచ్" అన్న అతని మాటలు స్పష్టంగా వినిపించాయి. మరో నిమిషాన మోటర్‌సైకిల్ స్టార్ట్ అయిన చప్పుడు వినిపించింది నాకు.

అలా ఎంతసేపు నుంచున్నానో కూడా తెలియదు నాకు. గేటు చప్పుడైతే యాంత్రికంగా తలతిప్పి చూశాను. అమ్మా, నాన్నా లోపలికొస్తున్నారు. గేటు తీసుకుని అమ్మ చాలా ఆదుర్దాగా వస్తోంది లోపలికి అప్పటిదాకా అదేదో కలలాగా ఫీల్ అవుతున్న నాకు అది కలకాదని, వాస్తవమనీ అర్థమయ్యే వాళ్ళమీద ఎన్నడూలేనంత కోపం వచ్చిందినాకు కళ్ళనీళ్ళ పర్యంతం అయిపోయాను అతను వచ్చివెళ్ళిన విషయం వాళ్ళకి చెప్పదల్చుకోలేదు నేను. ఏం తెలియనట్లుగా గదిలోకొచ్చి పుస్తకం చూడటం మొదలు పెట్టాను. అమ్మ లోపలికొచ్చేసింది. వస్తూనే నా దగ్గరగా వచ్చింది. అమ్మ కళ్ళలోని ఆదుర్దాని గమనించాను.

ఇంతలో అమ్మ అడగనే అడిగింది, "మీరా ఎవరైనా వచ్చారామ్మా?" అని.

ఇంతలో నాన్నగారు అక్కడివచ్చారు. ఎందుకో ఆయన ముందు అబద్ధం చెప్పలేకపోయాను.

నాన్నగారు నాదగ్గరగావచ్చి "ఏమ్మా, అశోక్ వచ్చారా?" అన్నారు

అప్పుడే బహువచనం. నవ్వు వచ్చింది గానీ నవ్వలేదు

నాన్నగారు నా దగ్గరగా కుర్చీ జరుపుకుని కూర్చుంటూ, "చూడమ్మా నిన్ను ఒక్కదాన్నీ వదలిపెట్టి వెళ్ళామని నీకు కోపం వచ్చినట్లుంది. కానీ అలా వెళ్ళడం వల్ల మీరు ఫ్రీగా మాట్లాడుకోవడానికి అవకాశం ఉంటుంది మీ అభిప్రాయాల గురించీ, ఇష్టాఇష్టాల గురించీ...అన్నీ మాట్లాడుకోవచ్చు. మేం ఉండటం వల్ల ఒకరి మనస్సుని ఒకరు అర్థం చేసుకొనే అవకాశం ఉండదమ్మా" అన్నారు

నాకు నిజమేననిపించింది. అమ్మా, నాన్నా ఉంటే మేం అంత ఫ్రీగా మాట్లాడుకునేవాళ్ళం కామేమో. అమ్మ అతను నాతో ఏం మాట్లాడాడో తెలుసుకోడానికి కుతూహల పడుతోంది

కానీ, నాన్నగారు నా సంకోచం గ్రహించినట్లుగా "పార్వతీ, పోయి వంట పని తొందరగా చూస్తే, ఏదన్న సినిమా కెడదాము. అమ్మాయి ఆవిషయాలన్నీ రేపు చెప్తుందిలే" అన్నారు

అమ్మ మౌనంగా వంటగదిలోకెళ్ళింది. నాన్నగారు అమ్మని అనుసరించారు. నా మనస్సు తేలిక పడినట్లుగా అనిపించింది.

మరో నాలుగురోజులలో పురుషోత్తమరావుగారి దగ్గర్నుంచీ ఉత్తరం వచ్చింది. ఒకళ్ళకొకళ్ళు నచ్చారు కాబట్టి మిగిలిన విషయాలు మాట్లాడుకుందాము అని.

నాన్న, అమ్మలకెంత ఆనందం కలిగిందో చెప్పలేను. అప్పుడే పెళ్ళి అయినంత సంబరపడిపోయారు.

మొన్ననే అనుకుంటా స్టాఫ్‌రూంలో ఉండగా శ్యామల నాతో అంది వాళ్ళ చినమామగారి దగ్గర్నుంచీ వాళ్ళకి కూడా ఉత్తరం వచ్చిందనీ, వాళ్ళ నాన్నగారికి జ్వరంగా ఉండటం వల్ల తాను రాలేక పోయారనీ. అందుకే నాన్నగారిని రమ్మన్నారని చెప్పింది. "కట్నం విషయాలేవో రాసినట్లున్నారు మీరు? అందుకే నాన్న నాకూ చెప్పలేదు ఏం రాశారో?" అంది.

నాకు తెలుసు శ్యామూ విషయం. అది ఇలాటి విషయాలలో చాలా నిక్కచ్చిగా ఉంటుంది. అసలు దాని పెళ్ళికూడా కానీ కట్నం లేకుండా, లాంఛనాలు అసలే లేకుండా చాలా నిరాడంబరంగా జరిగింది. మా ఇద్దరి ఆశలూ, ఆశయాలూ చిన్నప్పటినుంచీ ఒక్కటే అమ్మ అన్నట్లుగా దాని ఆశయాలకు తగిన యోగ్యుడైన భర్త దొరికాడు. ఇంక నేనే ఉన్నాను. నా అదృష్టం ఎలా ఉందో?

మళ్ళీ అదే అంది. "మీరు ఒకవేళ కట్నం అడక్కపోయినా, లాంఛనాలు మాత్రం బాగా జరపాలని అడగవచ్చు. నాకు తెలుసు మా పిన్నత్తగారి స్వభావం. ఆవిడ మా అత్తగారిలాటి నిదానపు మనిషి కాదు వాళ్ళు అలాటివేమన్నా అడిగితే నువ్వే ఆశోక్‌తో గట్టిగా మాట్లాడు" అంది.

నేను మౌనంగా తలూపాను నా మనసంతా చేదు తిన్నట్లుగా అయిపోయింది. అతను నాకు నచ్చిన వ్యక్తి. మాటలాటికి కూడా ఎంతో మంచివాడిలా కనిపించాడు. అసలు తను ఆరోజే ఈ విషయం గురించి ప్రస్తావించి ఉండవలసింది. నా కెందుకో ఇంక క్లాసులు తీసుకోవాలనిపించలేదు. లీవ్ పెట్టి ఇంటికి వచ్చేశాను. నాన్నగారు ఇంట్లోనే ఉన్నారు అయినా వెంటనే చెప్పాలనిపించలేదు చాలాసేపయిన తరువాత, అదేదో మామూలు విషయం అయినట్లుగా, ఎంత కీతం మరచిపోయినట్లుగా నాన్నగారికి చెప్పాను.

"ఆ! మర్చిపోయాను నాన్నగారూ

## టి.వి



"పందుల సంరక్షణమీద ఇంత అద్భుతమైన వ్యాసం వ్రాసేవు ఇన్ని విషయాలు! ఇంత పరిజ్ఞానాన్ని ఎలా పొందగలిగావు?" అడిగాడు మాస్టారు గోపిని.

"మా యింట్లో టి వి. వుంది సార్" తమ్ముడికి చెప్పాడు గోపి.

—బి. వేణు (అనంతపూర్)

మిమ్మల్ని అంకుల్ - ఒక్కసారి రమ్మన్నారు. వాళ్ళకి ఏదో ఉత్తరం వచ్చిందిట. ఇందాక శ్యామూ నాతో అంది" అన్నాను.

నేను చెప్పిన వెంటనే, హడావుడిగా బయలుదేరి వెళ్ళిన వ్యక్తి 2 గంటలు అవుతున్నా ఇంకా రాలేదంటే...

గతంనుంచీ ఒక్కసారి ఈ లోకంలోకి వచ్చి పడ్డాను. తదేకంగా ఆ గాలిపటం వైపే చూడసాగాను. ఉన్నట్టుండి ఆ గాలిపటం గాలిఊపుకు చెట్టుకొమ్మలో ఇరుక్కుపోయింది. దాన్ని లాఘవంగా తప్పించడానికి ఆ పిల్లవాడు ప్రయత్నిస్తున్నాడు.

ఏం చెయ్యాలి? అతను నాకు నచ్చాడు కాబట్టి వాళ్ళు ఏం అడిగినా, ఊరుకోవడమా? అసలలా తన ఆశయాల్ని చంపుకుని పెళ్ళి చేసుకుని జీవితాంతం సుఖపడగలదా తను? అయినా, తనకేం తక్కువైందనీ కట్నం ఇవ్వాలి? ఈ మాచ్ వదులుకుంటే సరి ఇతను కాకపోతే మరొకతను. పెద్దన్నయ్య రాశాడుగా తన ఫ్రెండు తమ్ముడున్నాడనీ. నచ్చచెప్పుకోబోయాను కానీ అంత తొందరగా ఒప్పుకుంటే అది మనసెలా ఔతుందీ? "అబ్బా ఎంతమంది ఆడపిల్లలు ఇలా ఎటూ తేల్చుకోలేక నాలాగా ఆవేదన పడుతుంటారో?

ఇంతలో నాన్నగారు వస్తూ కనిపించారు. దూరంగా ఉండటంతో ఆయన ముఖంలోని భావాలేమీ కనిపించడం లేదు. ఆయన ఇంటి దగ్గరకు రాగానే తొందరగా వెళ్ళి తలుపు తెరిచాను. ఏం మాట్లాడకుండా లోపలకివచ్చి పడక కుర్చీలో వాలి కళ్ళు మూసుకున్నారు విషయమేమిటో తెలుసుకోవాలని చాలా ఆదుర్దాగా ఉన్నాను నేను. అయినా దానిని బయట పడనివ్వకుండా ఉండటానికి ప్రయత్నిస్తున్నాను. అమ్మ తెచ్చిన గ్లాసుడు నీళ్ళుతాగి ఒక్కసారి నిట్టూర్చారు. అమ్మ చాలా తొందర మనిషి అయినా అమ్మ కూడా ఏం మాట్లాడకుండా అక్కడేకూర్చుని బియ్యం ఏరుకోసాగింది. నాన్న ఏ విషయాన్నైనా తనంతట తానుగా చెప్పేవరకూ, ఎదుటి వారు ఎంత అడిగినా చెప్పరు. ఆ విషయాన్ని అమ్మ బాగా ఎరుగును కనుక ఏం అడగలేదు నేను గోడకి ఆనుకుని నిశ్శబ్దంగా ఆయన వైపే చూస్తున్నాను నాన్నగారి నోటి నుండీ రాబోయే మాటలు ఏ విధంగా ఉంటాయో? నాలో కలిగే అలజడిని క్రింది పెదవితో నొక్కి పెట్టాను. చాలా సేపటికి నాన్నగారు అన్నారు. "కట్నం ఏం అడగలేదు వాళ్ళు" అమ్మ మొహంలో ఆనందం కొట్టొచ్చినట్లు కనబడింది. నేను ఆ తరువాత రాబోయే మాటల కోసం ఎదురు చూస్తున్నాను. "అయితే లాంఛనాలు మాత్రం ఘనంగా జరపాలన్నారు" ఆ మాటలన్నప్పుడు నాన్నగారు 'ఘనంగా' అనే పదాన్ని నొక్కి పలికారు అమ్మ అంత పట్టించుకోలేదు. "ఆ! బావుంది లెద్దురూ! ఒక్కగానొక్క పిల్ల ముగ్గురన్నల చెల్లెలు ఆ మాత్రం లాంఛనాలు కూడా జరపలేమేమిటి?" అంది. నాన్నగారు అమ్మతో నవ్వుతూ, అయితే ఏం మాత్రం ఇస్తావేమిటి పార్వతమ్మా?" అన్నారు అమ్మ లెక్క వేసింది. వియ్యంకుడు, వియ్యపురాలికీ, అతని అక్కలకు, బావలకూ బట్టలు, అతనికి సూటు, ఉంగరం,

వెండి కంచం, చెంబు...అమ్మ లెక్క చెబుతూనే వుంది నాన్న ఆపేశారు. "అలా అయితే నేనూ ఒప్పుకునే వాడినేమో. కానీ వాళ్ళకున్నది ఒక్కడే కొడుకు. అంచేత వాళ్ళ వాళ్ళందరికీ బట్టలు పెట్టుకుంటారుట కాబట్టి, లాంఛనాలు ఏం జరపకుండానే, వాటికింద ఓ 20 వేల దాకా ఇవ్వమంటున్నారు వాళ్ళు మాధవరావుగారు అనడం, మన పిల్ల నచ్చింది కాబట్టి 15 వేలకే ఒప్పుకోవచ్చంటున్నారు" నాన్న చెబుతుంటే నాలో ఆవేశం కట్టలు తెంచుకోసాగింది.

"ఛీ! కట్నం అక్కరలేదని ఎందుకీ కబుర్లు? వాళ్ళకి చేసుకోవాలని ఉన్నా నేనందుకు సిద్ధంగాలేనని చెప్పండి" అనేసి గిరుక్కున తిరిగి నా గదిలోకి వచ్చి పడ్డాను. నా కెందుకో ఒక్కసారి దుఃఖం ముంచుకొచ్చింది. తనివితీరా ఏడ్చాను. చాలా సేపయింతరువాత నా బాధ తీరినట్లయి మనసంతా తేలిక పడ్డట్లయింది. ఎర్రబడ్డ కళ్ళను చూపించడం ఇష్టంలేక అలాగే గదిలో కూచుండిపోయాను. నాన్న వచ్చి లైటేశారు. "బాధ పడకమ్మా! అంతా నీ ఇష్ట ప్రకారమే జరుగుతుంది" అంటూ తలనిమిరి వెళ్ళిపోయారు. ఆ తరువాత పూర్తిగా మామూలు మనిషిని కావడానికి కొన్ని రోజులు పట్టింది నాకు. అయితే నేను ఈ మధ్యలో తెలుసుకున్న దేమంటే, నేను కేవలమూ అశోక్‌ని పెళ్ళి చూపులకొచ్చిన వ్యక్తిగా మాత్రమే చూడలేదనీ, అతని స్నేహపాత్రమైన మాటలకీ వ్యక్తిత్వానికీ ఆకర్షింపబడి అతనికి నా మనసు నిచ్చేశానని.

అయితే ఇదేమీ తెలియని నాన్నగారు



## నాయకుని ఎన్నిక

నైజీరియాలో 'ఓయో' అనే ఒక తెగకు చెందిన ప్రజలు ఎప్పటికప్పుడు తమ ఇష్టానుసారం తమ నాయకుడ్ని ఎన్నుకొంటూ ఉంటారు! అయితే వారు తమ నాయకుడ్ని పదవినుంచి తొలగించడానికి మాత్రం ఓ వింతైన పద్ధతిని అవలంభిస్తారు! ఈ తెగకు చెందిన ప్రజలంతా...తమ నాయకునిపట్ల విశ్వాసాన్ని కోల్పోతే మరుక్షణంలో ఒక ప్లేటులో చిలుకగుడ్లను పేర్చుకొని...ఆ నాయకుని ముందు పెడ్తారట! వెంటనే ఆ నాయకుడు ప్రజలకు తానంటే నమ్మకంపోయిందని గ్రహించి...గుట్టుచప్పుడుకాకుండా ఆత్మహత్య చేసుకొని ప్రజల కోరికను తీరుస్తాడు—మన ప్రజానాయకులంతాకూడా ఇలా ఆత్మహత్య చేసుకోకపోయినా...తమనెన్నుకొన్న ప్రజలకు రోజుకు ఓ గంట సేవచేసినా మనమంతా ధన్యులమవుతాం!

—జూపిటర్

నాతో ఎంతో ధైర్యం చెప్పారు. జీవితంలో ఇలాంటి సింపుల్ థింగ్స్ ఎన్నో జరుగుతాయనీ, వాటి గురించి బాధపడటం అవివేకమనీ, ప్రతి చిన్న విషయానికీ అంతగా చలించిపోకూడదనీ చెప్పారు. ఆ తరువాత ఆది శేషయ్యగారికి ఉత్తరం రాసేశారు. తాము అంతగా లాంఛనాలు ఇచ్చుకోలేమని చెప్పడానికి చాలా బాధపడుతున్నామనీ, ఇంకా అనేక రకాలుగా వాళ్ళని అభ్యర్థిస్తూ మన్నించమని రాశారు. నాన్న అలా రాయడం నాకేం నచ్చలేదు. అయినా ఏం మాట్లాడకుండా ఊరుకున్నాను. ఈ సంఘటన తరువాత నేనెందుకో నిర్లిప్తంగా తయారయిపోయాను. ఎన్నడూ లేంది, ప్రతిదానికి విసుగూ, కోపం వచ్చేస్తున్నాయి.

పిల్లలకి ఎగ్జామ్స్ దగ్గర పడటంతో, పాఠాలు చెప్పవలసినవి ఇంకా ఉండటంతో, స్పెషల్ క్లాసులు తీసుకోవాల్సి వచ్చింది. అందుకే ఆదివారం 3 నుంచీ 5 దాకా క్లాస్ తీసుకున్నాను. 2 గంటల సేపు కంటిన్యుయస్‌గా చెప్పడంతో ఒక్కసారిగా అలసట వచ్చేసింది. ఇంక 'రెస్ట్' తీసుకోవాలనుకుంటూ ఇంటికి వచ్చేసరికి గేటు పక్కగా 'రాజ్‌దూత్' పెట్టి ఉంది. దాన్ని చూడగానే నా గుండె 'లయ' తప్పలేదు సరికదా, ఒక్కసారిగా ఆవేశం ముంచుకొచ్చింది. అతనికి కనిపించకుండా, ఉండాలంటే, కాసేపు కాంచనా వాళ్ళింటికి వెళ్ళచ్చు. కానీ, నా అంతరాత్మ నను హెచ్చరించింది 'ఎందుకు? నువ్వేం తప్పు చేశావని అతనికి ముఖం చూపకూడదనుకుంటున్నావ్? సిగ్గు లేకుండా ఏ ముఖం పెట్టుకొచ్చావని నిలదీసి అడుగు వెళ్ళు' గేటు తీసుకుని నిశ్చయంగా లోపలికి అడుగుపెట్టాను.

గేటు చప్పుడుకి హాల్లో ఉన్న అశోక్ చటుక్కున లేచి బయటకి వచ్చాడు. నా కోసమే ఎదురుచూస్తున్నట్లుగా. మొన్నటి కంటే చిన్నగా, అందంగా కనిపించాడు. హు! ఎంత అందముంటే మాత్రం ఏం లాభం మంచి ఆశయాలు లేనపుడు? నేను అతనికి బాగా దగ్గరగా వచ్చేశాను. అతను చిన్న నవ్వుతో 'హలో' అంటూ పలకరించాడు. నేను జవాబీయకుండా, అతనిని తప్పించుకుని లోపలికొచ్చాను. అమ్మ ఒక్కత్తే ఉంది. లోపల గుమ్మం పక్కగా నిలబడి నాతోపాటు గదిలోకి వచ్చింది. నేను టేబుల్ మీదకి విసురుగా పుస్తకాల్ని గిరాటు వేశాను. "ఇతను ఇప్పుడెందుకు వచ్చినట్లు?" చిరాగ్గా అమ్మవైపు చూశాను. అమ్మ ఏం మాట్లాడకుండా నావైపే చూస్తోంది. నేను అతన్నే అడగాలని నిశ్చయించుకుని ముందు గదిలోకొచ్చాను.


నేను బయటికి రాగానే అతను, "ప్లీజ్, మీరు చాలా చిరాగ్గా ఉన్నారు. ముందు వేడి వేడిగా ఎమన్నా తాగుతే..." అతని మాట పూర్తి కాకుండానే అమ్మ కాఫీ తీసుకొచ్చింది. ఇద్దరం తీసుకున్నాము. నాన్నగారు పనుండి చిన్నన్నయ్య వూరువెళ్ళారు. నాన్న ఉంటే బావుండేదేమో, అనిపించినా, ఆయన వుంటే, సూటిగా తన నిర్ణయాన్ని అశోక్‌కి తెలియచెప్పలేరేమో అనిపించింది. కాఫీ తాగడం పూర్తయింది. అతను అన్నాడు.

"ఆ! ఇపుడు చెప్పండి, మనం ఇక్కడే

కూచుని మాట్లాడుకోవచ్చా లేక బయటి కెక్కడైనా..." అతని మాటల్ని పూర్తి చేయనీయకుండా అన్నాను నేను, "ఇట్స్ నాట్ ఎ నావెల్ ఆర్ ఎ మూవీ ఓస్ ఈజ్ లైఫ్. మనం ఇక్కడే కూర్చుని నిరభ్యంతరంగా మాట్లాడుకోవచ్చు" నిర్యోంగా కాఫీ తాగేసరికి మంచి ఓపిక వచ్చింది నాకు. అమ్మ వుందనే విషయాన్ని మర్చిపోయాను. అతను సర్దుకుని కూచున్నాడు. "మీరు ఎందుకు మీ నిర్ణయాన్ని మార్చుకున్నారు?" అతను అడిగిన ప్రశ్న నాకు నవ్వు తెప్పించింది. "ఇదేం చొప్పదంటు ప్రశ్న? అంటే ఇద్దరు పెళ్ళి చేసుకోవటానికి ఒక్క నచ్చడానికే ప్రాముఖ్యత నిస్తారా? అయినా లాంఛనాల పేరుతో మీ వాళ్ళు 20 వేల కట్నం అడిగారన్న సంగతి మీకు తెలుసా?" హేళనగా అన్నాను. నిశ్చలమైన కొలనులా ఉన్న నా మనసులో అతని రాక ఒక రాయిలా వచ్చి, నా మనస్సులో ఎన్నో తరంగాలని సృష్టించింది. అందుకే నాకు అతని మీద చెప్పలేనంత కసి ఏర్పడింది. అతన్ని బాగా ఏడ్పించాలన్న కోరిక కలిగింది నాలో.

నేను అడిగిన ప్రశ్నకు జవాబు ఇవ్వ లేదు అతను. అతని ముఖం మ్లానమైంది. "ఏం, జవాబు చెప్పరే? తెలియదా మీకు?" అతను 'తెలుసన్నట్లుగా తల వూపాడు. నాకు చిర్రెత్తుకొచ్చింది. "మరి మీ నిర్ణయాన్ని ఎందుకు మార్చుకున్నారు?" అని అడుగుతారేం" ఖస్సుమన్నాను.

"దయచేసి కొంచెం శాంతంగా మాట్లాడండీ, మీరే అన్నారుగా, ఇది జీవితమని. తొందరపడి నిర్ణయాలు తీసుకోకండి" అతను అర్థించాడు. నేనేం మాట్లాడలేదు. తిరిగి అతనే అన్నాడు. "చూడండీ, నేను చెప్పేది చాలా జాగ్రత్తగా వినండి. [illegible]



అక్కయ్యలకి జరిగిన పెళ్ళిళ్ళకి చాలా ఖర్చయింది. మా నాన్నకి 'ఆస్తి' అంటూ ఏం లేకపోయినా ఆడంబరంగా పెళ్ళిళ్ళు జరిపించి అప్పుల పాలయ్యారు. అదే, మేం చేసిన తప్పు. ఆ అప్పులు తీర్చడానికి నేను బాంకులో 'సేవ్' చేసుకుంటూ వచ్చిన కొద్ది పాటి డబ్బూ అయిపోయింది. మీకు చెబితే నమ్మరేమో కానీ ఇంకా తీర్చవలసిన అప్పు 50 వేలుంది. ఎలా తీర్చాలా అన్న సమస్య పగలూ, రాత్రీ నన్ను అమితంగా వేధిస్తోంది. "అతను భారంగా కణతలు నొక్కుకున్నాడు" ఇలా ఉంటే మధ్యలో తిరిగి వీళ్ళకి పురుళ్ళూ, పుణ్యాలూ, పుట్టిన పిల్లలతో సహా తిరిగి అక్కా, బావగార్లకీ లాంఛనాలు పేరంటాలూ. ఏం చేయాలో తోచకుండా ఉంది. అసలు ఈ మధ్య తరగతి తల్లిదండ్రులు ఉన్నారే, వీళ్ళు తమ పిల్లలు సుఖపడాలనే కోరికతో తమ స్తోమతునే తెలుసుకోకుండా, ఘనంగా పెళ్ళిళ్ళు జరిపించి అప్పుల పాలవుతున్నారు. తిరిగి ఆ అప్పులు తీర్చలేక ఆర్థికంగా, మానసికంగా చితికిపోతారు. పోనీ, తమ కూతుళ్ళయినా సుఖంగా ఉన్నారా అంటే. తమ స్థితికి తగిన బట్టలు పెట్టలేవని అత్తింటి సాధింపులూ. మనం అటూ, ఇటూ కాని వాళ్ళం.

నాకు మట్టుకూ నన్ను చూడండి నేను పేరుకి ఆఫీసర్ని. నాకు నెలకి జీతం 1.500. అయినా నేను తీసుకున్న అన్ని లోన్లవల్ల నాకు నెలకి 800 మాత్రమే వస్తాయి. ఇవికాక బయట తీర్చాల్సినవి. నాన్నగారి పెన్షన్ కూడా కలిపితే అప్పుల మీద వడ్డీ కట్టడానికి కొంత భాగం పోతుంటే. మిగిలిన దాంతో ఈ మహా పట్నంలో ఏం బ్రతకగలం చెప్పండి: ఈ విషయాలన్నీ బయటకి చెప్తే ఎవ్వరూ నమ్మరు. ఎందుకంటే, ఆఫీసరు హోదాకల పోస్ట్ కదా నాది. అందుకనే ఈ అప్పులను తీర్చే దారి లేక, నా ఆశలనూ, ఆశయాలనూ కాలరాచేసి..."


అతని కంఠం బొంగురు పోయింది. చప్పున తల ఎత్తి చూశాను. అప్పటికే అతను లేచి వడి వడిగా గేటు వైపు నడిచాడు, నేను తేరుకుని లేచేసరికి మోటార్ సైకిల్ స్టార్టయిన చప్పుడయింది నేను తెల్లబోయాను. నా మనసుకి నచ్చిన వ్యక్తి అతను. అతని కంట నీరూరడం నేను భరించలేకపోయాను అతను చెప్పింది ఎంత నిజమో నాకు తెలుసు గుమ్మందగ్గర అలికిడి తలతిప్పిచూశాను. అమ్మ నుంచుని ఉంది. ఆమె తదేకంగా నా వైపు చూస్తోంది. ఆ చూపులో "ఏం, ఆలోచించావ్ ? అన్నమాట స్పష్టంగా కనిపిస్తోంది. నా కళ్ళ నీళ్ళు అమ్మకి చూపడం ఇష్టం లేక తలదించేసుకున్నాను. నా ఆశలకీ, ఆశయాలకీ చేతులు జోడించేసి తల దించేశానన్న సంగతి అమ్మకి తెలిసిపోయింది. అందుకే నన్ను దగ్గరగా తీసుకుని

నానుదుట చిన్న ముద్దు పెట్టింది అమ్మ గుండెల్లో తలదాచుకున్న నాకు, నన్ను నిలదీసి అడుగుతున్న శ్యామలా రూపం కనిపించింది. సంజాయిషీ ఇచ్చుకుంటు న్నట్లుగా మనస్సులో అనుకున్నాను. "శ్యామూ నన్ను క్షమించవే. నా ఆశయాలు తీరేవరకూ వేచి ఉంటే నేను అనుకున్నట్లుగా, నాకు వాటంతట అవే 'మేచెస్' వస్తాయి. కానీ ఆ వచ్చే 'మేచెస్' అన్నీ నాకంటే తక్కువైనవీ, కేవలం నా సంపాదన కోసమే కానీ కట్నం లేకుండా చేసుకొనేవీ వస్తాయి. ఎందుకో తెలుసా? మన కంటే ఎక్కువ స్థాయిలో ఉన్న వాళ్ళ కంటికి మనం కనిపించం. వాళ్ళకి ఇంకా ఎక్కువ కట్నంతో వచ్చే ఆడవాళ్ళు ఉంటారు కాబట్టి, వాళ్ళ దృష్టి మనమీద పడదు కానీ, ఇతనిది మంచి ఆఫీసర్ పోస్ట్ నేను ఇన్నాళ్ళూ 'సేవ్' చేసుకుంటూ వచ్చిన 10 వేలకీ, నాన్న నడిగి అప్పుగా మరో 10 వేలూ తీసుకుంటే, కొంత భాగం అప్పులు తీరిపోతాయి అప్పుడు ఆతనికి నా సంపాదనతో సంబంధం ఉండదు. అతను నన్ను పోషించడమే కాకుండా మరి కొంత 'సేవ్' చేయచ్చు. నేను నాన్నగారికి ఇవ్వవలసిన అప్పుతీరేవరకూ, నేను పోగు చేసి అప్పు తీర్చేస్తాను. అపుడు అశోక్ కట్నం తీసుకున్నట్లు అవదుగా!

శ్యామూ నన్ను క్షమించు. నేను అందరి ఆడపిల్లల్లాంటి దానిని కాదు అనుకున్నావు కదూ! కాదు నేనూ మధ్యతరగతి సగటు ఆడపిల్లనే" శ్యామూ నవ్వినట్లనిపించింది. తృప్తిగా నిట్టూర్చి, అశోక్‌కి ఆ కట్నం డబ్బుతో ఆడంబరాలకు పోవద్దనీ, అప్పులు తీర్చమని సలహాలిస్తూ ఉత్తరం రాయాలని నిశ్చయించుకుని లేచాను. ✱

---

## సిగ్గు



"ఓరీ, జాకెట్టువిప్పి ఆ పక్కనపెట్టు నిన్ను చెక్ చెయ్యాలి" అంది లేడీడాక్టరు విమలతో. విమల సిగ్గుపడి పోయింది.

"అదేమిటమ్మా! అంతా ఆడవాళ్ళమేగా ఎందుకా సిగ్గు" అంది లేడీ డాక్టరు.

"అదికాదండీ. ఇంతకుముందెప్పుడూ ఆడవాళ్ళ ముందు బట్టలిప్పలేదండీ" వంకలు తిరుగుతూ చెప్పింది విమల.

—మంత్రాల (శ్రీకాకుళం)